


-డా. రెంటాల శ్రీ వెంకటేశ్వర రావు.

నీ చెంత నను నేను మరచి వచ్చేస్తాను
మరపులో ఇలు దాటి నడిచి వచ్చేస్తాను

నీ వెంటరాను గానీ దారి తెలియనీ
త్రోవంత ఒకసారి తుడిచి వచ్చేస్తాను

పని ఉండి కాదు నాలుక తీపి కోరితే
నోరార నీ పేరు పిలిచి వచ్చేస్తాను

ఈ కన్నులున్నవే ఇవి మట్టి దొన్నలే
నిను చూసి దివ్వెలుగ మలచి వచ్చేస్తాను

ఎంతకూ నీవు కనబడ నపుడు ఈ గుండె
కన్నీటి బిందువుగ విడిచి వచ్చేస్తాను

రెంటాల కంటూ చెడూ మంచి లేవిపుడు
ప్రతిది నీ చూపుతో కొలిచి వచ్చేస్తాను.

Rentala.Venkateswara Rao,
Siri Apts S3
74-8-20,Prakasam Nagar,
Rajamandry -533103
Ph.2430484

‘ఘజల్ కవి‘ డా. రెంటాల వెంకటేశ్వర రావు.

వీరు గవర్నమెంటు డిగ్రీ కాలేజీ నిడదవోలులో తెలుగు రీడర్‌గా పనిచేస్తున్నారు. వీరి కవితలు, ఘజల్స్, సాహిత్యవ్యాసాలు అన్ని ప్రముఖ పత్రికల్లోనూ ప్రచురించ బడ్డాయి. చాలా పత్రికలకి పుస్తక సమీక్ష నిర్వహిస్తున్నారు. సాహిత్యవ్యాసాలు: ప్రాచీన, నవ్య సాహిత్య రీతుల గురించిఎన్నో వ్రాశారు. హైకూలు తెలుగులో వ్రాసిన ప్రారంభ కవులలో వీరొకరు. భారత ప్రభుత్వం నిర్వహించిన ప్రధాన భాషా సెమినార్ లో తెలుగు భాష తరుపున వీరినొక్కరినే ఎన్నిక చేయడం వీరికి లభించిన అరుదైన గౌరవం.

గొప్ప కవి, రచయిత,,వక్త, గాయకుడు. వీరి గజల్స్ భారత దేశమంతటా, విదేశాల్లోను, ఘజల్ శ్రీనివాస్ మొదలైన వారు నిత్యం గానం చేస్తున్నారు.